

కూకట్‌పల్లి నియోజకవర్గం మోతీనగర్‌లో అవంతినగర్ తోటకాలనీ లంబోదర యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకుడు ముకుంద, ఆయన స్నేహితులు.



కేపీహెచ్‌బీ రమ్య గ్రౌండ్‌లోని గణపతి మండపంలో లడ్డూను దక్కించుకున్న ఉప్పల నరసింహారావును సత్కరిస్తున్న మండపం నిర్వాహకులు



వివేకానందనగర్ డివిజన్ కమలాప్రసన్ననగర్ వినాయక భక్త బృందం లడ్డూను కైవసం చేసుకున్న రాజీవ్ మోహన్‌ను సత్కరిస్తున్న మండపం నిర్వాహకులు



పటేల్‌నగర్‌లో గణపతి లడ్డూను దక్కించుకున్న సల్లా ప్రహ్లాద్ కుటుంబ సభ్యులు

రూ.లక్షలు పలికిన గణపతి లడ్డూలు!

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ ప్రగతినగర్ రోడ్డు నంబర్-8లో టీమ్ 8 యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డూను మనుకొండ శిరీష, ఆమె కుమార్తె నిషిత రూ.5.5లక్షలకు కైవసం చేసుకున్నారు. వచ్చిన డబ్బులతో వచ్చే ఏడాది పండుగ నిర్వహణ, పిల్లలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని మండపం నిర్వాహకుల్లో ఒకరైన ఆకాష్ తెలిపారు. తాము 8 మంది కలిసి 8వ రోడ్డులో గణపతిని పెడతామని, ఐదేళ్ల క్రితం అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. గణపయ్య లడ్డూను కైవసం చేసుకున్న శిరీష తాను నివాసం ఉండే కాలనీతో పాటు సొంతూరైన గుంటూరులోని కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు ప్రసాదం పంచి అందరికీ మంచి జరిగేలా గణపయ్యను కోరుకుంటున్నట్లు తెలిపారు.

వివేకానందనగర్‌లో..

అల్లాపూర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్(అల్లాపూర్)కు చెందిన ఈ-టీమ్ గణేష్ లడ్డూను రూ.4.25 లక్షలకు కృష్ణారెడ్డి, చిట్టిడి చంద్రయ్య ద్వయం వేలంపాటలో సంయుక్తంగా దక్కించుకున్నారు. వీరిద్దరూ నిర్మాణ రంగంలో వ్యాపారం చేస్తున్నారు. చంద్రయ్యను సంప్రదించి వివరాలడగగా, తనకు దైవానుగ్రహంతోనే కలిసొచ్చిందని, అందుకే వినాయకుడి లడ్డూను వేలంలో దక్కించుకున్నానన్నారు. లడ్డూను ప్రసాదంలా భావించి వీలైనంత ఎక్కువ మందికి పంచి పెడతామన్నారు. గతంలోనూ తాము ఇలా గణేష్ లడ్డూను పొందామని, దాని ఫలితంగా తమ వ్యాపారం అభివృద్ధి చెందిందని భావిస్తున్నట్టు తెలిపారు.

కేపీహెచ్‌బీలో..

కేపీహెచ్‌బీకాలనీ/హైదర్‌నగర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ మూడోఫేజ్ రమ్య గ్రౌండ్‌లో శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడా గణేష్ లడ్డూ వేలంపాటలో ఉప్పల నరసింహారావు (టైసన్) రూ.3,31,000లకు దక్కించుకున్నారు. తొలిసారి వినాయకుడి లడ్డూను దక్కించుకున్నానని, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు, భక్తులకు వినాయక నిమజ్జనం రోజున పంచి పెడతామని ఆయన పేర్కొన్నారు. మరో లడ్డూను అంతటి స్వామిగౌడ్‌రూ.1,07,000లకు పాడుకున్నారు. ఇక వివేకానందనగర్ డివిజన్ కమలాప్రసన్ననగర్‌లో వినాయక భక్తబృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య లడ్డూను రూ.3.65,000కు సుంకపల్లి రాజీవ్ మోహన్ దక్కించుకున్నారు.

పటేల్‌నగర్‌లో..

కూకట్‌పల్లి, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): మూసాపేట పటేల్‌నగర్‌లోని యువజన సంఘం యూత్ అసోసియోషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక లడ్డూను గచ్చిబౌలికి చెందిన సల్లా ప్రహ్లాద్, వారి కుమారులు దక్కించుకున్నారు. దుబాయ్‌లో వ్యాపారం చేస్తున్న సల్లా కుటుంబీకులు గతంలోనూ గణేశ్ లడ్డూను దక్కించుకున్నారని వారి సమీప బంధువు, యువజన సంఘం యూత్ సభ్యులు శశాంక్ తెలిపారు.



వివేకానందనగర్(అల్లాపూర్) ఈ-టీమ్ గణేశ్ లడ్డూను రూ.4.25 లక్షలకు దక్కించుకున్న కృష్ణారెడ్డి, చిట్టిడి చంద్రయ్య



ముస్లింలకు శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ ప్రార్థనలు

అల్లాపూర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లో మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా శుక్రవారం 'మిలాద్-ఉన్-నబీ' పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అల్లాపూర్ డివిజన్ సఫ్దర్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహ్మద్ ప్రవక్త బోధనలను అనుసరిస్తూ ముస్లింలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ గౌసుద్దీన్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, సఫ్దర్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, మోయిజ్ పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళి

ఫతేనగర్, సెప్టెంబర్ 5 (ఆంధ్రజ్యోతి): మాజీ రాష్ట్రపతి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని భరత్‌నగర్‌లోని ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, సంతోష్‌కుమార్, యూనిస్, వెంకటేష్, సూర్యనారాయణమూర్తి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి నివాళులర్పించిన నాయకులు

దైవ దర్శనానికి వెళ్లిన కుటుంబ సభ్యులు.. చోరీకి పాల్పడిన దుండగులు

హైదర్‌నగర్, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఇంట్లో వాళ్లు దైవదర్శనానికి తిరుపతికి వెళ్లగా ఇంటి తాళం పగులగొట్టి దొంగలు బంగారం, వెండి చోరీకి పాల్పడ్డారు. కేపీహెచ్‌బీ డీఐ వినయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-5 హెచ్‌ఐజీ 115లోని శ్రీనివాస నిలయంలో హౌసింగ్ బోర్డు రిటైర్డ్ ఉద్యోగి ప్రభాకర్‌చారి భార్యతో కలిసి ఉంటున్నాడు. బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి దైవదర్శనానికి వెళ్లాడు. గురువారం అర్ధరాత్రి ఇంటి తాళాలు పగులగొట్టిన దొంగలు బీరువాలో ఉన్న ఐదు తులాల బంగారు ఆభరణాలు, రెండుకేజీల వెండి, 2000నగదు ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఉదయం పనిమనిషి మణెమ్మ తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించి స్థానికులకు చెప్పడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు క్లూస్‌టీం సాయంతో ఆధారాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

పాత కక్షలతో వ్యక్తిపై కత్తితో దాడి

హైదర్‌నగర్, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో గణేష్ నిమజ్జనానికి వెళ్తున్న వ్యక్తిపై కత్తులతో దాడికి ప్రయత్నించిన సంఘటన తీవ్ర కలకలం రేపింది. కేపీహెచ్‌బీ ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనాల సందర్భంగా గురువారం రాత్రి రాంబాబు, మోతేపల్లి భరత్, వాసుదేవుడు, మంగల శ్రీనివాస్‌లు కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్ 4లో విగ్రహంతో వెళ్తున్నారు. వారి వెనుక నిందితులు బచ్చు రాజేశ్వరరావు, నాగ మల్లేశ్వరరావు, వెంకట్ కారులో కత్తులతో అక్కడికి చేరుకున్నారు. వారు రాంబాబుపై కత్తులతో దాడికి ప్రయత్నించారు. అప్రమత్తమైన రాంబాబు స్నేహితులు భరత్, వాసుదేవుడు, శ్రీనివాస్ వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో మరోసారి రాజేశ్వరరావు కత్తితో దాడి చేయబోగా అక్కడే బందోబస్తులో ఉన్న ఎస్సై లింగం, సిబ్బంది అడ్డుకున్నారు. తనపై జరిగిన దాడికి గతంలో పోచమ్మగుడి నిర్వహణ విషయంలో రాజేశ్వరరావుతో ఉన్న గొడవలే కారణమని, తనపై హత్యాయత్నానికి యత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో రాంబాబు పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



జ్యోతిలక్ష్మి



సిద్ధిరాములు



చంద్రకళ

బాలానగర్‌లో నలుగురికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

బాలానగర్, సెప్టెంబర్ 5(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ప్రకటించిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు బాలానగర్ మండలం నుంచి నలుగురు ఎంపికయ్యారు. మండల పరిధిలోని సనత్‌నగర్(ఆర్‌టీ) బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్ జే.జ్యోతిలక్ష్మి, సనత్‌నగర్ గర్ల్స్ ప్రైమరీ స్కూలుకు చెందిన బి.చంద్రకళ, ఓల్డుబోయినపల్లి ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సీహెచ్ సిద్ధిరాములు, ఫతేనగర్ ఇందిరాగాంధీపురం ఉర్దూమీడియం స్కూలుకు చెందిన జాహెదాబేగం ఎంపికయ్యారు. ఈ నెల 9న జిల్లా కలెక్టరేట్‌లో వారు అవార్డులు అందుకోనున్నారు. అవార్డుకు ఎంపికైన వారిని మండల విద్యాధికారి హరీష్‌చంద్ర అభినందించారు. వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు ట్రాఫిక్ ఆంక్షలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వినాయక మహా నిమజ్జనానికి మూసాపేట్ సర్కిల్‌లో కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్, కూకట్‌పల్లి సర్కిల్‌లో ప్రగతినగర్ అంబీర్ చెరువు వద్ద ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో పెట్టుకొని గణపయ్య వాహనాలకు అంతరాయం కలుగకుండా చూడాలని ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వోలు ముత్తు యాదవ్, జానయ్య సిబ్బందిని కోరారు. ఇక ఐడీఎల్ ట్యాంక్ వద్ద నిమజ్జనం వీక్షించేందుకు వచ్చే సందర్శకులు, నిమజ్జనం చేయడానికి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌వో కేవీ సుబ్బారావు తెలిపారు.

కూకట్‌పల్లిలో..

ఐడీఎల్ ట్యాంక్‌కు విగ్రహాలతో వచ్చే వాహనాలు మినహా మిగతా వాటికి అనుమతి లేదని ఎస్‌హెచ్‌వో ముత్తు యాదవ్ తెలిపారు. కూకట్‌పల్లి వై జంక్షన్ నుంచి వచ్చే వాహనాలు కేపీహెచ్‌బీ మెయిన్‌రోడ్డు, జేఎన్‌టీయూ మీదుగా వెళ్లాలన్నారు. హైటెక్‌సిటీ, కైత్లాపూర్ మార్గంలో మూసాపేట్ వైపు వచ్చే వాహనదారులు కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్, రోడ్డు నంబర్-1 నుంచి రెమెడీ హాస్పిటల్ ముందు యూ టర్న్ తీసుకొని కూకట్‌పల్లి మీదుగా వెళ్లాలన్నారు.

కేపీహెచ్‌బీలో..

ప్రగతినగర్ లేక్ మార్గంలో ట్రాఫిక్ రాకపోకలు ఆపేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో జానయ్య తెలిపారు. జేఎన్‌టీయూ నుంచి ప్రగతినగర్ వెళ్లాల్సిన వాహనదారులు ప్రసాద్ హాస్పిటల్ సిగ్నల్ దగ్గర లెఫ్ట్ తీసుకొని నిజాంపేట్ రోడ్డు గుండా నిజాంపేట్ విలేజ్ నుంచి ప్రగతినగర్, అలాగే ప్రగతినగర్ నుంచి వచ్చే వాహనదారులు నిజాంపేట్ విలేజ్ మీదుగా నిజాంపేట్ రోడ్డులో జేఎన్‌టీయూ వైపు వెళ్లాలన్నారు.



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

సీసీ రోడ్డు పనుల పరిశీలన

రాయదుర్గం, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ నానక్‌రాం గూడలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అనంతరం కాలనీలో పర్యటించి స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శివసింగ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిన మోర్చా అధ్యక్షుడు హనుమంత్ నాయక్, బబ్లూసింగ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ముస్లింలకు శుభాకాంక్షలు చెబుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ ప్రార్థనలు

హైదర్‌నగర్, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): మహ్మద్ ప్రవక్త జన్మదినమైన ఈద్ ఎ మిలాద్ ఉన్‌నబీ పండుగ సందర్భంగా ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండ ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా ఓనం వేడుకలు

భెల్‌కాలనీ, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): వామన జయంతి, ఓనం పర్వదినం సందర్భంగా బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని అయప్పస్వామి దేవాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం నిత్య పూజలతో పాటు విశేష అభిషేకాలు, హోమాలు జరిగాయి. దేవాలయ ప్రాంగణంలో వినాయక, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అంతరాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అయప్పస్వామికి విశేష ఫల పంచామృతాభిషేకం, నేయ్యాభిషేకం, గణపతిహోమం పూజలు నిర్వహించారు. వామన జయంతి సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు చేశారు. భక్తులు కేరళ సాంప్రదాయ నృత్యాలు చేశారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



నల్లగండ్ల పెద్దచెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉపకమిషనర్

గచ్చిబౌలి, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో నిమజ్జనాల జోరు కొనసాగుతుంది. గణనాథుడి నిమజ్జనాల సందర్భంగా చెరువుల వద్ద సౌకర్యాలను శేరిలింగంపల్లి ఉపకమిషనర్ ప్రశాంతి అధికారులతో కలిసి పరిశీలించారు. నల్లగండ్ల పెద్దచెరువు, గోపిచెరువు, దుర్గంచెరువు తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. కొలనులో నిమజ్జనాలు చేస్తున్న వినాయక విగ్రహాలు, పూజా సామగ్రిని వెంటనే తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ఈఈ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



తులసివనం అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



వెంకటేశ్వరనగర్ బ్లాక్-34లో గణనాథుడికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



ఆల్విన్‌కాలనీలో అన్నప్రసాద వితరణలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



కొండాపూర్ డివిజన్ శ్రీరాంనగర్ ఎ-బ్లాక్‌లో రూ.3.20లక్షలకు గణపతి లడ్డూను దక్కించుకున్న రమేష్‌యాదవ్

ఘనంగా గణపతి పూజలు



శ్రీరాంనగర్‌లో రూ.2.60లక్షలకు గణేశుడి లడ్డూను దక్కించుకున్న నాగరాజుయాదవ్



వేలం పాటలో దక్కించుకున్న లడ్డూను తీసుకెళ్తున్న ఉరిటి వెంకట్రావు, కుటుంబ సభ్యులు



గణపతి లడ్డూను దక్కించుకున్న మిర్యాల ప్రీతం కుమార్తె నిహిరా

హైదర్‌నగర్, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆల్విన్‌కాలనీ తులసివనం అపార్ట్‌మెంట్‌లో కొలువుదీరిన వినాయకుడిని శుక్రవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్ బ్లాక్-34లో విగ్నేశ్వరయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి పూజల్లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ ఫేజ్-2లో భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో గణనాథుడి మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా లడ్డూ వేలాలు..

చందానగర్, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా లడ్డూ వేలం పాటలు ఉత్సాహంగా సాగుతున్నాయి. గణపతి లడ్డూను దక్కించుకుంటే విఘ్నాలు తొలగిపోయి శుభాలు కలుగుతాయనేది భక్తుల నమ్మకం. దీంతో లడ్డూను కైవసం చేసకునేందుకు యువకులు, రాజకీయ నాయకులు, మహిళలు ఉత్సాహంగా వేలంలో పాల్గొన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని అంబేడ్కర్ కాలనీలోని ఎస్ఎస్‌జీ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేలంలో శేరిలింగంపల్లి నియోజక వర్గం సీనియర్ నాయకుడు ఉరిటి వెంకట్రావు రూ.3,51,116లకు కైవసం చేసుకున్నారు. రాజీవ్‌నగర్ గండెమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను రూ.1,90,116లకు దక్కించుకున్నారు. శుభోదయ కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను నవీన్‌కుమార్ రూ.3లక్షలకు దక్కించుకున్నారు.

25 ఏళ్లుగా లడ్డూ వేలంలో పాల్గొంటున్నాం..

రాయదుర్గం, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని మైహో భూజ వినాయక లడ్డూను మైహోం భూజ ఫ్లాట్‌నెంబర్ సి-2501లో నివసించే కొండపల్లి గణేష్ రూ.51,07,777 దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయనతో మాట్లాడగా.. 25 ఏళ్లుగా గణపతి లడ్డూ వేలం పాటలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఎక్కడ నివాసం ఉంటే అక్కడ వినాయక లడ్డూ వేలంలో పాల్గొంటామని, తమకు ఇల్లందు, స్టేషన్‌బస్తీలో గణేష్ టెంపుల్ ఉందని, తామే స్వయంగా గుడి నిర్మించినట్లు చెప్పారు. తన తల్లిదండ్రులు 20ఏళ్ల నుంచి గణపతి మాల వేసుకుంటారని, గణనాథుడి లడ్డూ తీసుకోవడం వల్ల బాగా కలిసి వస్తుందని ఆయన పేర్కొన్నారు. మైహోం భుజ కమిటీ వారి సహకారంతో ఈ ఏడాది కూడా లడ్డూను దక్కించుకోవడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు.



వివేకానందనగర్‌లో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు



ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నేత రవికుమార్‌యాదవ్

జీఎస్టీ సంస్కరణలు ప్రజలకు గొప్ప కానుక

హైదర్‌నగర్, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ సంస్కరణలు భారతదేశ ప్రజలకు గొప్ప కానుకని వివేకానందనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.వంశీరెడ్డి అన్నారు. జీఎస్టీ సంస్కరణలు చేసిన సందర్భంగా వంశీరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వివేకానందనగర్ జాతీయ రహదారి వద్ద ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హైటెక్‌సిటీలో..

గచ్చిబౌలి, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రధాని మోదీ పాటుపడుతున్నాడని బీజేపీ నాయకులు కొనియాడారు. పేదలపై భారం తగ్గించాలనే ఉద్దేశంతో జీఎస్టీ తగ్గించిన సందర్భంగా మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రంగారెడ్డి జిల్లా రాధాకృష్ణ యాదవ్, వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో హైటెక్‌సిటీలో నిర్వహించిన కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పేదలకు మేలు చేసేందుకు పీఎం మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు అందుకున్న రవీందర్



అవార్డు అందుకుంటున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్

భెల్‌కాలనీ, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డుకు ఎంపికైన బీహెచ్‌ఈఎల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ జి.రవీందర్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణి, ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృషి ఆదిత్య చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. శుక్రవారం శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో అవార్డుతో పాటు పదివేల రూపాయల నగదు, సర్టిఫికేట్‌ను ఆయన అందుకున్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ జూనియర్ కాలేజీలో ఆరేళ్లపాటు ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ జిల్లాలో నిరక్ష్యరాస్యత నిర్మూలనకు ఆయన కృషి చేశారు. ఏడాది క్రితం బీహెచ్‌ఈఎల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా బదిలీపై వచ్చి ఇక్కడ కూడా విద్యార్థులకు మెరుగైన బోధన కోసం చర్యలు తీసుకున్నారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయం అందిస్తూ అండగా నిలిచారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో రంగారెడ్డి జిల్లాలోనే అత్యధికంగా ఇక్కడి జూనియర్ కాలేజీలో 1400 అడ్మిషన్లు జరిగేలా చేసి రాష్ట్రంలోనే ఉత్తమ కాలేజీగా గుర్తింపు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తన కృషిని గుర్తిస్తూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేయడంతో తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు.


విస్తరించిన రోడ్డుపై పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలు

రోడ్ల విస్తరణ పార్కింగ్ కోసమా?

- గాజులరామారం చౌరస్తాలో నాలుగు వైపులా ద్విచక్ర వాహనాల పార్కింగ్
- రాకపోకలకు ప్రజల అవస్థలు

గాజులరామారం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై వాహనాలు సాఫీగా వెళ్లేందుకు అధికారులు లక్షల రూపాయలు ఖర్చు చేసి రోడ్లను విస్తరించారు. అయితే, కొందరు ద్విచక్ర వాహనదారులు రోడ్లను విస్తరించిన చోటే తమ వాహనాలను పార్కింగ్ చేస్తుండటంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. గాజులరామారం గ్రామ చౌరస్తాలో నాలుగు వైపులా ఉన్న రోడ్లను ఆక్రమించుకొని కొందరుపార్కింగ్ చేస్తున్నారు. దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతోంది. గాజుల రామారం చౌరస్తా నుంచి దేవేందర్‌నగర్‌కు వెళ్లే రోడ్డులో ప్రభుత్వ పాఠశాల వరకు, ఇటు చిత్తారమ్మ దేవి ఆలయం వరకు, చౌరస్తా నుంచి మహాదేవపురం వెళ్లే రోడ్డులో రాంకీ అపార్టుమెంట్ వరకు అక్రమ పార్కింగ్ సమస్య ఉందని స్థానికులు చెప్తున్నారు. అధికారులు స్పందించి, రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేయకుండా చూడాలని కోరుతున్నారు.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆదమరిస్తే ప్రమాదం తప్పదు అనే శీర్షికన ఈ నెల 3న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి జలమండలి అధికారులు స్పందించారు. షాపూర్‌నగర్ నుంచి జాతీయ రహదారి పక్కనే సర్వీస్ రోడ్డు మూల మలుపు వద్ద మ్యాన్‌హోల్ శిథిలమై ప్రమాదకరంగా మారింది. దీంతో అధికారులు సిబ్బందితో గురువారం మరమ్మతులు చేయించారు.



ఎంఎల్ఆర్ఐటీకి ఎన్ఐఆర్ఎఫ్‌లో స్థానం

- 5వ సారి ర్యాంకు రావడంపై కార్యదర్శి మర్రి రాజశేఖర్‌రెడ్డి హర్షం



దుండిగల్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నేషనల్ ఇనిట్యూషనల్ ర్యాంకింగ్, ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్-2025) ఇంజినీరింగ్ కేటగిరీలో 201-300 బ్యాండ్‌లో దుండిగల్ లోని ఎంఎల్ఆర్ ఇనిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్థానం సంపాదించడం పట్ల ఆ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎన్ఐఆర్ఎఫ్‌లో 5వ సారి ర్యాంక్ సంపాదించడం ద్వారా ఎంఎల్ఆర్ఐటీ కళాశాల నాణ్యమైన విద్య బోధనలో తన నిబద్ధతను మరోసారి చాటుకుందని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఆర్ఐటీ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ మర్రి దీరేన్‌రెడ్డి, డైరెక్టర్ అనూశ్రేయారెడ్డి పాల్గొన్నారు.

పూజలు.. అన్నదానాలు.. లడ్డూ వేలాలు

- గణేశ్ మండపాల వద్ద భక్తుల సందడి

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి ఉత్సవాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వైభవగా జరుపుకుంటున్నారు. కాలనీలు, బస్తీలు, అపార్ట్‌మెంట్లలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల్లో భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జై గణేశా.. జైజై గణేశా నినాదాలతో వీధులన్నీ మార్మోగాయి. పలు మండపాల వద్ద అన్నదానాలు, లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. అనంతరం బ్యాండ్ మేళాలు, కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, యువకుల తీన్మార్ నృత్యాల మధ్య గణనాథులను నిమజ్జనానికి తరలించారు.


నిజాంపేట కార్పొరేషన్ 191 కాలనీలో జరిగిన గణేశ్ పూజల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు


నిజాంపేట రాజీవ్‌గృహకల్ప సాయిబాబా ఆలయం వద్ద అన్నదానం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి


జీడిమెట్ల డివిజన్ గాయత్రినగర్‌లోని ఫ్రెండ్స్ అసోసియేషన్ పార్క్-2లోని మండపం వద్ద లడ్డూను వేలంలో రూ. 2,51,116లకు దక్కించుకున్న ఎస్‌వీ శివరావు


చింతల్ డివిజన్ వల్లభాయ్‌పటేల్ నగర్ కాలనీలోని మండపంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు


జగద్గిరిగుట్టలో అన్నదానం చేస్తున్న బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్‌యాదవ్


గాజులరామారం మహాదేవపురంలో గణేశ్ లడ్డూను రూ. 2,06,019లకు కైవసం చేసుకున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నాగరంజిత్, మేఘన దంపతులు


చంద్రగిరినగర్‌లోని ఫ్రెండ్స్ అసోసియేషన్ మండపంలో మహిళా భక్తులు


గోదారి హోమ్స్‌లోని వినాయక మండపంలో పూజల్లో ఉద్యమకారులు సంపత్ మాధవరెడ్డి, మధుసూదన్ రాజు, సుధాకర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, కాలే నాగేష్ తదితరులు


కొంపల్లిలోని గజానన హోమ్స్‌లోని వినాయక మండపంలో ఉత్సవ కమిటీ సభ్యులు


జీడిమెట్ల డివిజన్ ఎంఎన్‌రెడ్డినగర్ కాలనీ ఫేజ్-1లో వేలంలో లడ్డూను రూ. 1,20,001కి దక్కించుకున్న మాధురి, విజయ్ దంపతులు, కలశాన్ని రూ. 92,001కి దక్కించుకున్న స్వరూప.


శ్రీనివాసనగర్ మీ సేవ సమీపంలోని గణనాథుడిని దర్శించుకుంటున్న భక్తులు


మల్లంపేటలోని సాయిబాలాజీ ఎన్‌క్లేవ్‌లో శనివారం జరిగే అన్నదానం కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆహ్వానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు


హుస్సేన్ సాగర్ వద్ద గణేశ్ నిమజ్జనం విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్‌ను సన్మానించిన నిజాంపేట కార్పొరేషన్ బీజేపీ నాయకుడు డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కన్వీనర్ రచ్చ చక్రధర్


హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలో లడ్డూను వేలంలో రూ. 76 వేలకు కైవసం చేసుకున్న గంగిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి